క్లుప్తంగా

హామీలను అమలు చేయాలి

గద్వాల అర్బన్: సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వీఆర్ఏ జేఏసీ అధ్యక్షుడు రాములు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 28వరకు సీఎం కేసీఆర్ వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, కార్యదర్శి నర్సింహా, జేఏసీ కో చైర్మన్ గోపాల్, సెక్రెటరీ లక్ష్మణ్, కన్వీనర్ గోవిందు, కో కన్వీనర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శివస్వాములకు భిక్ష

మానవపాడు: మండలంలోని అమరవాయిలో శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు మండల కోఆప్షన్ మెంబర్ మహ్మద్ సిరాజ్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. శివమాల ధారులు అధిక సంఖ్యలో హాజరువాలని సిరాజ్ గురువారం ఓ ప్రకటనలో కోరారు.

బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయం

అయిజ: బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయమని డీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ నరేష్ మహరాజ్ అన్నార. గురువారం దళిత శక్తి ప్రోగ్రామ్ వ్యవస్థాపకుడు విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు పట్టణంలో భారత రాజ్యాంగ రథ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహుజనులు ఏకతాటిపై రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా మీడియా ఇన్‌చార్జ్ మహేష్ మహరాజ్, మండల ఇన్‌చార్జ్ లక్ష్మణ్, సుధాకర్‌గౌడ్, ఈరన్న గౌడ్, వెంకట్రామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పనిచేసే నాయకులనే ఎన్నుకోవాలి

ధరూరు: ఎన్నికల్లో పనిచేసే నాయకులనే ఎన్నుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగ్లళ్ల రంజిత్ కుమార్ అన్నారు. బుధవారం రాత్రి ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీహాల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓటు హక్కు...దాని వినియోగం .. విలువ అనే అంశాలపై మాట్లాడారు. ఓటును అమ్ముకోకుండా ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు లిస్టులో పేరు నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ చిట్టిబాబు, గ్రామ యువత శ్రీను, రాజు, ప్రవీణ్, రవి, సుభాష్, పరుశ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

బోనమెత్తిన ప్రజా ప్రతినిధులు

అలంపూర్ రూరల్: జోగుళాంబ దేవి అమ్మవారి వార్షిక ఉత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని బుక్కాపూరం ఎంపీటీసీ రూపాదేవి, శింగవరం సర్పంచ్ అనిత, సూల్తాన్‌పూర్ సర్పంచ్ రమణమ్మలు బోనాలతో తరలివచ్చారు. అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమ్మవారికి నైవేద్య సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో వసంత పంచమి



ఉండవెల్లి: మండల కేంద్రంలోని మణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో వసంత పంచమి సందర్భంగా సరస్వతి అమ్మవారికి గురువారం భక్తులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పూజలు చేశారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలతో ఆలయానికి చేరుకుని అర్చకులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త దామోదర్ రెడ్డి, అర్చకులు ఆంజనేయ శర్మ, శివ స్వాములు ఆంజనేయులు, నాగరాజు, రాజశేఖర్, వెంకటేష్, గోపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

జైన మతస్తుల ప్రత్యేక పూజలు



ఉండవెల్లి: మండలంలోని పుల్లూరులో మహావీర్ విగ్రహాన్ని ప్రాణ ప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. గురువారం పంచమి సందర్భంగా జైన మతస్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. రాజస్థాన్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త హెలికాప్టర్ నుంచి పుష్ప వర్షం కురిపించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.



కేటీదొడ్డి నందిన్నెలో..



అలంపూర్ మాంటిస్సోరిలో..



ఉండవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో..



శాంతినగర్‌లో ..

మహనీయుల స్ఫూర్తితో..

జిల్లా వ్యాప్తంగా 74వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, వివిధ రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో ఆయా శాఖల అధికారులు, నాయకులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ, దేశనాయకుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అలంపూర్‌లో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అబ్రహం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉదయం అన్ని పాఠశాలల విద్యార్థులు ప్రభాతభేరీలో జాతీయ జెండాలు పట్టుకొని, దేశ నాయకుల వేషధారణలో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వివిధ పోటీలలో ప్రతిభ కనబరచిన వారికి బహుమతులు అందజేశారు. మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్య ప్రదర్శనతో అలరించారు.

సాక్షి, నెట్‌వర్క్



అయిజలో వైఎస్సార్‌టీపీ కార్యాలయంలో



అలంపూర్ చౌరస్తా క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం, తదితరులు



బీచుపల్లి పదవ బెటాలియన్‌లో స్వీట్లు పంపిణీ చేస్తున్న కమాండెంట్ రామ్ ప్రకాష్



రాజోళిలోని తహసీల్దార్ కార్యాలయంలో..



గట్టు తహసీల్దార్ కార్యాలయంలో..



మల్దకల్ పోలీస్ స్టేషన్‌లో..



మానవపాడు ఆరోగ్యకేంద్రంలో..



ధరూరులోని బీసీ బాలుర వసతి గృహం వద్ద భారతదేశ చిత్ర పటం



గద్వాలలోని ఎస్వీయం డిగ్రీ కళాశాలలో..



ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతీ పాఠశాలలో ..



అలంపూర్‌లోని జూనియర్ సివిల్ కోర్టులో ..

ఎన్ఎస్ఎస్‌తో సేవాభావం



ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ప్రహ్లాదరావు

మల్దకల్: ఎన్ఎస్ఎస్‌తో సేవభావం, దేశభక్తి పెంపొందుతుందని ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యశ్చంద్రారెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. అనంతరం స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భక్తులకు సేవలందించిన ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్‌లింగం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రామాంజనేయులుగౌడ్, నర్సింహులు, గోవర్ధన్‌శెట్టి, భాగ్యలక్ష్మి, శ్రీనివాస్, తిమ్మోతి, శ్రీనాథ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

గద్వాల అర్బన్: వచ్చే నెల ఫిబ్రవరి 11వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే ఆల్ ఇండియా పీస్ అండ్ సాలిడారిటీ ఆర్గనైజేషన్ (ఏఐపీఎస్ఓ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నాయకుడు మధుసూదన్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో జిల్లా స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర మహాసభలకు ప్రజలు, మేధావులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. సమావేశంలో ఆ సంఘం జిల్లా నాయకులు అతికూర్ రహ్మాన్, ఆంజనేయులు, వెంకటస్వామి, వినోద్, ఆనంద్, గోపాల్, శ్రీధర్ ఉన్నారు.



మాట్లాడుతున్న మధుసూదన్ బాబు

ఆదిశిలా క్షేత్రంలో జడ్జి ప్రత్యేక పూజలు



ఆదిశిలా క్షేత్రంలో పూజలు చేస్తున్న జడ్జి గంటా కవిత

మల్దకల్: ఆదిశిలా క్షేత్రం స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం గద్వాల సీనియర్ సివిల్‌జడ్జి గంటా కవితా కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, అర్చకులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అర్యకులు ఆలయ విశిష్టతలను వివరించారు. అనంతరం చైర్మన్ ప్రహ్లాదరావు జడ్జి కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రమేషాచారి, మధుసూదనాచారి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జడ్జిలు

గద్వాల క్రైం: జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో గురువారం న్యాయశాఖకు సంబంధించిన క్యాలెండర్‌ను జిల్లా జడ్జి కనకదుర్గ, ఫోక్సో కోర్టు జడ్జి అనీరోజ్ క్రిస్టియన్‌లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో నల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, పాషా, కేశవరెడ్డి తదితరులు ఉన్నారు.

పగలు విద్యుత్ సరఫరా చేయండి



ఏడీఈకి వినతి పత్రం అందజేస్తున్న రైతులు

అలంపూర్: పగలు విద్యుత్ సరఫరా చేయాలని రైతులు విద్యుత్ ఏడీఈ మక్బుల్ బాషను కోరారు. గురువారం అలంపూర్ చౌరస్తాలోని ఏడీఈ కార్యాలయంలో ఉండవెల్లి మండలం పుల్లూరు, కలుగోట్ల గ్రామాలకు చెందిన రైతులు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. రైతులకు అందించే త్రీఫేజ్ 12 గంటల కరెంట్ రాత్రి పూట అందిస్తున్నారని ఇందులో మార్పులు చేసి పగలు సరఫరా చేయాలని విన్నవించారు.

భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు సంకాపురం రాముడు

అయిజ: మండలంలోని ఉత్తనూరులో ధన్వంతరి వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో వేదపండితులు సుప్రభాతసేవ, తోమాల సేవ, బిందెసేవ, పంచామృత అభిషేకం, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, ఋత్విగ్వరణం, మృత్సంగ్రహణం, యాగశాల ప్రవేశం, వాస్తుహోమం, కలశస్థాపన, అగ్ని ప్రతిష్ఠ, అజురార్పణ, అంకురార్పణ హోమం, భేరీపూజ, ధ్వజరారోహణం, దేవతాహ్వానం, గరుడ ప్రసాద వితరణ, నివేదన, హారతి శాత్తుమొరై , తార్థగోష్ఠి పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీవారి రథోత్సవం వైభవంగా జరిగింది.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతీయ స్థాయి వృషభరాజుల బల ప్రదర్శన పోటీలు ఏర్పాటు చేశారు. తొలిరోజు నాలుగుపళ్ల విభాగం వృషభ రాజుల బల ప్రదర్శనను బీఆర్ఎస్ నాయకుడు సంకాపురం రాముడు ప్రారంభించారు. బండలాగు పోటీల్లో వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన వృషభరాజములు హోరాహోరీగా తలబడ్డాయి. పోటీలను తిలకించేందుకు వివిధ మండలాల నుంచి ప్రజలు తరలివచ్చారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

అయిజ: పార్టీ బలోపేతమే లక్ష్యమని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఉప్పలలో వాల్మీకి భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. సీఎం కేసీఆర్ అవినీతి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



భూమిపూజ చేస్తున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్

అధ్వానంగా రహదారులు



చెన్నిపాడు నుంచి మానవపాడు వెళ్లే రోడ్డు దుస్థితి ఇలా..

మానవపాడు: ఆధునిక టెక్నాలజీ పెరుగుతున్న గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల పరిస్థితి మారడంలేదు. ఎన్నికలలో హామీలుగా రోడ్లు మిగిలిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. మండల కేంద్రం నుంచి పలు గ్రామాలకు, మండలాలకు వెళ్లే రోడ్లు గుంతమయంగా మారి ఆధ్వానంగా తయారయ్యాయి. మండలకేంద్రం నుంచి చెన్నిపాడు, చిన్నపోతులపాడు, పెద్దపోతులపాడు, చండూరు, బోరవెల్లి, పల్లెపాడుగ్రామాల మధ్య రోడ్లు గుంతలమయంగా దర్శనమిస్తున్నాయి. రహదారులపై గుంతలు ఏర్పడి వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళలో గుంతలు కన్పించక వాహనదారులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారు. గుంలమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు పనులు చేపట్టి సమస్యలను పరిష్కరించాలని పలు మార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



చెన్నిపాడు–మానవపాడు రోడ్డు మార్గం ప్రమాదకరంగా ఉంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నాం. రాత్రివేళ రహదారిపై వెళ్లాలంటే భయంగా ఉంది. అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి.

– వెంకటేశ్వర్లు, చెన్నిపాడు

రోడ్డు అధ్వానంగా ఉంది



మానవపాడు, చెన్నిపాడు, పెద్దపోతులపాడు, చెన్నిపాడు, అమరవాయి మీదుగా కలుకుంట్లకు వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. అధికారులకు, ప్రజాప్రతినిధులకు విషయం తెలిపినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని రోడ్డు నిర్మించాలి.

– మద్దిలేటి చెన్నిపాడు

టెండర్‌కు రావడం లేదు

మానవపాడు నుంచి పెద్దపోతులపాడు స్టేజీ వరకు 4.23 కిలోమీటర్లు ఉన్న రోడ్డుకు రూ. 1.50 కోటి మంజూరయ్యాయి. దీనికి టెంటర్ వేసినా ఎవరు రావడం లేదు. దీంతో తిరిగి రూ. 2.50 కోట్లకు పెంచి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. అమరవాయి నుంచి కలుకుంట్ల రోడ్డుకు 3.42 కిలోమీటర్లకు రూ.3 కోట్లు మంజూరవ్వగా దీనికి టెండర్లు వేసినా ఎవరు హాజరకాలేదు. ఎవరైన ముందుకు వస్తే రోడ్డు నిర్మాణాలు చేపడతాం.

- మహేష్ ఆర్అండ్‌బీ, ఏఈ మానవపాడు